Tarbiyat ki Pahli Manzil
(Telugu)

# శిక్షణకు తొలిమెట్టు

మూలం

ఖుర్రమ్ మురాద్ (రహ్మాలై)

అనువాదం

ఇఖ్బాల్ అహ్మద్

TRUST

తెలుగు ఇస్లామిక్ పబ్లికేషన్స్ ట్రస్ట్ (రిజిష్టర్డ్)
సందేశభవనం, లక్కడ్‌కోట్,
హైదరాబాద్-500 002. ఫోన్: 24564583

# నా మాట

వ్యక్తి జీవితమయినా, ముస్లిమ్ సమాజ జీవితమయినా దివ్య ఖుర్‌ఆన్‌తో ముడివడి ఉంది. అదొక్కటే సరయిన మార్గం చూపుతుంది, వెలుగు ప్రసాదిస్తుంది, స్వస్థత కలిగిస్తుంది. నేటికీ మనకోసం ప్రపంచంలో పురోగతికి మరియు సగర్వంగా తలెత్తుకోడానికీ ఏదైనా చిట్కా అంటూ వుంటే అది దివ్యఖుర్‌ఆన్ మాత్రమే అని, పరలోకంలో మోక్షానికి ఏదయినా మార్గం ఉందంటే అది దివ్యఖుర్‌ఆన్ ఒక్కటే అని నా విశ్వాసం. పద్నాలుగు వందల సంవత్సరాల క్రితం ముస్లింపై ఖుర్‌ఆన్‌కు ఏ హక్కైతే ఉండిందో అది ఏమాత్రం చెక్కుచెదరకుండా ఉంది. అదే దాన్ని వినడం, వినిపించడం, అర్థం చేసుకోవడం, వివరించడం, ఆచరించడం, ఆచరణవైపునకు స్వాగతించడం, దానిని ఉన్నతం చేయడానికి జిహాద్ చేయడమూను. పద్నాలుగు వందల ఏళ్ళక్రితం ఖుర్‌ఆన్ మానవులకు దేన్నైతే ప్రసాదించిందో ఈనాడు కూడా దాన్నే వారికి అనుగ్రహిస్తోంది. మనసుల్లో మెత్తదనం, మార్ధవం, కళ్ళల్లో ఆర్ద్రత, దూరదృష్టి, విజ్ఞానం వివేచనల ఆణిముత్యాలు, జీవితం గడిపే తిన్నని, సులభమైన ప్రకాశవంతమైన మార్గం, భువిలో ఔన్నత్యం, ప్రాతినిధ్యం, పరలోకంలో మన్నింపు, స్వర్గం వగైరాలే ఆ మార్గం యొక్క సుగుణసంపద.

దర్సెఖుర్‌ఆన్ (దివ్యఖుర్‌ఆన్ బోధన) బాధ్యత నిర్వర్తించడానికి కావలసిన పరిజ్ఞానం, తఖ్వా, ఆచరణలు నాలో లేవన్న విషయం నాకన్నా బాగా ఎవరికీ తెలియదు. అంతేకాక ఎపుడన్నా ఏదయినా చెప్పినా దాన్ని పుస్తకరూపంలో ప్రచురించడం నాకు చేతనైన పనికాదు. అయితే ఒక్క విషయం నాకు బాగా తెలుసు. అదేమంటే, అల్లాహ్ నాపై దివ్యఖుర్‌ఆన్

వరాన్ని అనుగ్రహించినంత మేరకు దాన్ని వినిపించడం, వివరించడం దానివైపుకు పిలవడం నాపై మోపబడిన బాధ్యత అని నాకు బాగా తెలుసు. గ్రంథాన్ని ప్రసాదించినవాడే దానిని ఇతరులకూ వివరించాలన్న వాగ్దానం తీసుకున్నాడు. ఆ వాగ్దానాన్ని పూర్తి చెయ్యనివారు, ఆ గ్రంథాన్ని మరుగు పరిచినవారిపై ఆయన తన శాపం మరియు దేవతలు, సర్వమానవుల శాపం గురించిన దుర్వార్త కూడా వినిపించడం జరిగింది. దైవప్రవక్త(స) కూడా 'నా ఒక్క మాటైనా సరే ఇతరులకు అందించండి" అనే దైవప్రవక్త (స) వారి ఆదేశం, దైవాజ్ఞకు లోబడి ఉండడంలోనే నా శ్రేయం ఇమిడి వుంది. కాబట్టి నాకున్న పరిజ్ఞానం, ఎరుకమేరకు ఖుర్‌ఆన్ సందేశాన్ని వినిపించే సాహసం చేస్తున్నాను. ఆ ప్రయత్నం ఫలితంగానే మీ ముందు సమర్పిస్తున్న ఈ ఖుర్‌ఆన్ బోధనా పాఠం.

నీ ఈ దర్స్‌లో మీకు వ్యాకరణ సూత్రాల చిక్కుముడుల్నిగానీ, అవతరణకు సంబంధించిన ఉల్లేఖనాలుగానీ, ఫికహ్ మరియు వాణికి సంబంధించిన సమస్యలు, చర్చలుగానీ, తార్కిక ధృవీకరణలుగానీ ఏవీ అగుపడవు. వీటి ఉద్దేశ్యం కేవలం సందేశప్రచారం. అలాగే, హృదయాలకు జీవన సామగ్రిని అందించడం మరియు ఆచరణకు ఆహ్వానించడం మాత్రమే. అల్పజ్ఞానం, అల్పసామర్థ్యం ఉన్నప్పటికీ మేము ఖుర్‌ఆన్‌ను సులభగ్రాహ్యం చేశాము" అనే దైవవాక్యంపై నమ్మకమే దీనికి పునాది. మనసు ఇచ్చే పిలుపు ఇదే. ఫహల్ మిన్‌ముద్దక్కిర్. (తెలుసుకోగోరే వారు ఎవరైనా ఉన్నారా?)

సందేశప్రచారం మరియు జిహాద్ అంటే మానవాళిని సన్మార్గంపై నడిపేందుకు ఎడతెగని కృషి చేసేందుకు పిలుపు, ఇంకా, ప్రభువుని కలుసుకునే సమయంలో ఆయన ఆమోదం మరియు స్వర్గాల ఆకాంక్షయే ఖుర్‌ఆన్ ఇచ్చే సందేశం.

ఈ మార్గం సులభమూ ఉజ్వలమూ అయినదేకాక ప్రమాద

భూయిష్టం కూడాను. ఈ మార్గంపై నడవడానికి మనమూ అర్హులం కాగలం. కాని అలా కావడం కోసం ప్రక్షాళన, తర్ఫీదులు కావాలి. ఈ మార్గానికి ఇమామ్ (నాయకుని)గా తన ప్రియప్రవక్త(స)ను ఆ మార్గంలో నిలుపగానే దైవం ఆయన తర్ఫీదు కోసం అందజేసిన దారిబత్తెం నమాజ్, తహజ్జుద్, ఖుర్ఆన్ పారాయణం, దైవమార్గం వైపునకు పిలుపు, ఆయన నామస్మరణ, చిత్తశుద్ధి, సహనం, ఉత్తమ గుణగణాలు, ఇస్తిగ్‌ఫార్‌ల వంటి ప్రాథమిక ఆచరణలపై ఆధారపడిన సామగ్రియే. ఆయన ఒసగబడిన సందేశ ప్రచారం, జిహాద్‌ల మార్గంలోని అసలు పెట్టుబడి ఈ దారిబత్తెమే. ఇహపరాల సాఫల్యానికి పూచికత్తూ ఇదే.

ముజ్జమ్మిల్ సూరాలోని ఈ కొన్ని (1-11) ఆయత్‌లలో తర్ఫీదు యొక్క ఈ మొదటి మజిలీ గురించిన వివరణ ఉంది. ఈ ఆయత్‌లలో ఈ తర్ఫీదు యొక్క మొట్టమొదటి కోర్సునే పేర్కొనడం జరిగింది. దానినే మీకు అందించే ప్రయత్నం ఈ చిరుపుస్తకంలో చేశాను.

ఈ అల్ప ప్రయత్నాన్ని అల్లాహ్ ఆమోదించుగాక అని ప్రార్థిస్తున్నాను. నేను మాట్లాడే ఏ మాటనూ నాకు సమస్యగా చేయవద్దని "మీరు ఆచరించని దాని గురించి ఎందుకు మాట్లాడుతారు?" అనే దివ్యఖుర్ఆన్ ఆయత్ పరిధిలోకి ఈడ్వబడకుండా అల్లాహ్ నన్ను కాపాడుగాక! నాకు కావలసింది పాఠకుల పొగడ్తలూ ప్రశంసల జల్లులు కాదు. దైవసన్నిధిలో ఆమోద యోగ్యం కావాలన్నదే నా ఆకాంక్ష. అందుకోసం మీ ఆచరణ మరియు నా కోసం దుఆ మాత్రమే దానికి మార్గం. కాబట్టి నా రాత మీకు ప్రయోజనకరం అయితే నా అంతం విశ్వాసంతో కూడుకునేలా, నన్ను తన కారుణ్యంతో కప్పివేసేలా అల్లాహ్‌ను ప్రార్థించమని నా విజ్ఞప్తి.

ఖుర్రమ్ మురాద్
లాహోర్
7, రమజానుల్ ముబారక్, హిజ్రీ 1315
18, ఫిబ్రవరి 1994

# చదవండి ఒక వారం
# చదువుతారు ప్రతి వారం

సహజీవన భావనల పావురాయి

గీతురాయి

వారపత్రిక

**GEETURAI WEEKLY**

Sandesha Bhavanam,
Lakkadkot, Chatta Bazar,
Hyderabad - 500 002.
Ph.: 24564583

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# శిక్షణకు తొలిమెట్లు

## అవతరణ నేపథ్యం

## వహీ (దైవవాణి) అవతరణారంభం

హజ్రత్ ఆయిషా(రజి) వివరిస్తున్నారు: "దైవప్రవక్త(స) హీరా కొండ గుహనుండి దిగి హజ్రత్ ఖదీజా(రజి) దగ్గరకు వచ్చారు. వస్తూవస్తూ 'ఇఖ్‌రా బిఇస్మి రబ్బికల్లజీ ఖలఖ్' (చదువు, నిన్ను పుట్టించిన ప్రభువు పేరుతో) అన్న దైవసందేశాన్ని వెంట తెచ్చారు. అప్పుడు ఆయన గుండెలు గడగడ లాడుతున్నాయి. పదిహేనేళ్ళుగా జీవిత భాగస్వామిగా ఉన్న ఆమెతో ఆయన (స) ఇలా పలికారు:

"నాకు దుప్పటి కప్పు, నాకు దుప్పటి కప్పు" అని.

ఆమె, ఆయన(స)పై దుప్పటిని కప్పారు. మనసు కాస్త స్థిమితపడ్డాక ఆమెకు జరిగినదంతా వివరించి తిరిగి ఇలా అన్నారు: "నాకు ప్రాణభయం కలుగుతోంది"అని. అత్యంత అంతరంగికురాలైన ఆయన(స)వారి భార్య, ఆయన(స)లోని సుగుణ సంపద ఎటువంటిదో బాగా ఎరిగినవారు. అందుచేత ఆమె ఊరడింపు కలిగించి చేయూతనివ్వడానికి ఆ సుగుణాల దుప్పటినే ఆయన(స)కు కప్పుతూ ఇలా అన్నారు: "లేదు, ఎంతమాత్రం